టెలిగ్రాం

వేసవికాలం వస్తోందంటే నాకు భయం వేస్తూ వుంటుంది. నగరంలో వుండే ఎండకు యపడికాదు. విజయవాడలో ఎండలు అయిదు ంవత్సరాలు భరించాను. కాని ప్రస్తుత భయం ానిగురించి కాదు. ఈ మహానగరాన్ని ూసేందుకు ఎంతోమంది వస్తుంటారు. ారందరికీ మా యిల్లు పునరావాస కేంద్రం... రణాలయం. నగరంలోని చారిత్రాత్మక పదేశాలు, వింతలు చూడటం ఒక వంతయితే, ుక్కడే వస్తువులు చవకని కొనుక్కునేవారు రికొందరు. ఈవిధంగా మా స్నేహితులు, ంధువులు మా యింట్లో పీఠం వేస్తూ ంటారు. వీరందరికీ డబ్బు సాయం కూడా ేయవలసివస్తోంది అప్పుడప్పుడు. ఆ డబ్బు ా చేతికి వచ్చేందుకు ఎన్ని నెలలు పడుతుందో ెప్పుడూ గుర్తుంచుకోను. నా దగ్గిర ేకపోయినా, అప్పు తెచ్చయినా యివ్వటం ాకున్న చెడ్డ అలవాట్లలో ఒకటి...

ఇది నగరానికి వచ్చిన నా పుష్కరకాల నుభవం.

అయిదేళ్ళు విజయవాడలో పనిచేసినప్పుడు రో సమస్య, ఇబ్బంది వుండేది. నేను రైల్వేలో నిచేస్తున్నానని, నా చేతులమీదుగా దేశంలో క్కడికైనా రిజర్వేషనులు యిట్టే చేయించుకో చ్చు అనుకొనేవారు మా బంధువులు. నాకున్న ంధువర్గంలో చాలామంది ఢిల్లీలోనే పనిచేస్తు న్నారు. వాళ్ళు యిళ్ళకు వెళ్ళి, తిరుగుప్రయాణం ోసం నాకో కారు ముక్క రాసిపారేసేవారు — ల్లీకి రిజర్వు చేయమని. ఈ పెద్దమనుషులు బ్బు ముందర పంపరు. మరికొందరు పయాణం రెండు మూడు రోజుల్లో వుందనగా బ్బు ఎం. ఓ. చేసేవారు. అప్పుడు నా పరిస్థితికి నే విచారిస్తుంటాను. కాకిలా తిరిగేవాడిని, ాళ్ళకు బలపం కట్టుకుని.

ఎల్డీసీ ఉద్యోగంనుంచి, ప్రస్తుతం చేస్తున్న యూడీసీ ఉద్యోగంలోకి మార్పు నాకెంతో పశమనం కలిగించిందనుకున్నాను... ఇదీ ా పరిస్థితి. నా గ్రహచారం, యిలా మారిపో ుందని నేనెప్పుడూ అనుకోలేదు.

కాని ఎవ్వరికీ నామీద సదభిప్రాయం లేదు. ుదైనా ఉపకారం కోసం వారిని ఆశ్రయిస్తే ుఖాలు చాటేసుకునేవాళ్ళే!

ఏదో వ్రాయబోయి మరేదో వ్రాస్తున్నా మో!

వారం రోజుల క్రితం సత్యమూర్తి ఉత్తరం రాసేడు. అతను నా తోడల్లుడు. అనకాపల్లిలో రైల్వేలో గూడ్సు క్లార్కుగా ఉద్యోగం. నాకతను తోడల్లుడు కాకముందునుంచే తెలుసు. ఓ విధంగా నా పెళ్ళికి మూలం అతనే అని చెప్పాలి... సత్యమూర్తి మంచి స్టేషన్లలోనే పనిచేస్తున్నాడు. బాగా సంపాదిస్తున్నాడు. కాకినాడలో రెండంతస్తుల భవనం కట్టేడు. అతనికి ఆరుగురు పిల్లలు. అటు మూడు. ఇటు మూడు... అటు మూడు అంటే కొడుకులు — మేజర్లయ్యారు. ఇటు మూడు అంటే ఆడపిల్లలు పెద్దవాళ్ళు కాని చిన్నవాళ్ళు.

సత్యమూర్తి గతంలో ఎప్పుడూ నగరానికి రాలేదు. అందుకని ప్రస్తుతం భార్యతో వస్తున్నాడు— ముగ్గురాడపిల్లలిని తీసుకొని. ఇది మూడేళ్ళ నుంచి జరుగుతున్న వ్యవహారం. ఇప్పటకి సానుకూలం అవబోతోంది. అయిదు తలకాయలను పదిహేను రోజులపాటు, ప్రస్తుతం ధరలతో చూడాలంటే మాటలు కాదు, కేవలం జీతం మీదే ఆధారపడే నాలాటివారికి. అతను వుత్తరం నాకు షాక్ కలిగించింది.

ఎవరైనా రావచ్చు... మూడు నాలుగు రోజులుండవచ్చు. ఆ మాత్రం పెట్టగలను, అప్పు చేయకుండా. వారికి వేళప్రకారం కాఫీ టిఫిన్లతోపాటు భోజనం ఏర్పాట్లు చేయటం సమస్య కానేకాదు. కాని వారితోపాటు నన్నూ ఆఫీసుకు సెలవు పెట్టి వారితో రమ్మంటారు. ఫలితంగా నాకు సెలవు వృధా. ఆఫీసులో పని పేరుకుపోవటం... నన్ను తోడు రమ్మనేది వారి



వచ్చింది

భమిడి వెంకటేశ్వర్లు

స్వార్థం కోసమే ! జేబులో డబ్బు తీయనవసరం లేదని... ఈ విధమైన టాక్సు మరో విధమైన ఎత్తు... అనుభవం...

చాలా మంది మనస్తత్వం — మా యింటి కొస్తే మాకేం తెచ్చావ్... మీ యింటికొస్తే మాకేం పెడతావ్ ? అన్నట్లుగా వుంటుంది, ఎందుకో !

ఉత్తరం చూడగానే శ్రీమతి ముఖం విశాలంగా వ్యాపించింది-- అక్కగారితో పదిహేను రోజులు కాలక్షేపం చేయవచ్చునని !

''ముందే చెప్తున్నాను... వాళ్ళతోపాటు నన్నూ తిరగమంటే నేను తిరగను. అసలే మన ఆర్థిక పరిస్థితి బాగోలేదు. ప్రతి ఏడూ ఏవో యిబ్బందులే ... పాత అప్పు తీరుతోందనగానే కొత్త అప్పు కోసం అన్వేషణ ! మనకి పెళ్ళయి పుష్కరం అయింది కదా, మనం ఎవరి కొంపకైనా వెళ్ళి విస్తరి వేసామా ?'' అన్నాను.

''బాగుంది, మీకు ఇరవైనాలుగ్గంటలూ ఆఫీసు. నిజానికి ఆఫీసుకే పుస్తె కట్టినట్లుంది. మనం సిటీలో వున్నాం కాబట్టే వస్తారు ... వాళ్ళకి మాత్రం డబ్బు వృధాగా ఖర్చుపెట్టుకోటం సరదానా, తెలియకనా ?'' అంది శ్రీమతి కోపంగా.

''మీ ఆడవాళ్ళు సరిగా ఆలోచించరు. చెప్తే వినిపించుకోరు. మన యింట వాళ్ళందరూ రైల్వే వాళ్ళే...ఫ్రీగా చెక్కే ఎక్కడికైనా. కాని మనం ఎంత ఖర్చుపెట ఆలోచించావా? అయినా మనం వెళ్ళాలనుక వుండగానే ఎవరో ఒకరు వస్తున్నట్టుగా ఉ రాస్తున్నారు. వాళ్ళని వద్దని ఎలా చెప్ప అందుకే మనం కొంపలో కూర్చుని వచ్చే వారికి మర్యాదలు చేసిపెడుతున్నాం...'' అ

''ఇంతకీ ఏమంటారు ?'' విసురుగా శ్రీమతి.

''అనేందుకేముంది నేను సెలవు పెట్ట వాళ్ళతో తిరగను. బట్టలు బహుమతులు పూరుకోను. అప్పుచేసి బాధపడటం యిష్టం లేదు. నాకు మీ బావలాగ మావ వచ్చే ఉద్యోగం కాదు. ఇటువంటి గొప్పలక రేపు బాధపడేది మనం. మన కోసం ఎ బాధపడరు. అది గుర్తుపెట్టుకుని ప్రవర్తి

''ఈసారికి నా మాట వినండి. గౌరవం నిలబెట్టుకుందాం'' అంది శ్రీ తన ధోరణి కొనసాగిస్తూ.

ఏం చేస్తాను ? అతిధుల కోసం అ వందలు అప్పుచేయాలి? ఎవరికెయ్యాలి గే ఆలోచనలు ముసురుతున్నాయి నన్ను.

*　　*　　*

తెల్లవారు ఝామున నాలుగ్గంట లేపింది శ్రీమతి.

7—9—84 ఆంధ్రభూమి వారపత్రిక

''అప్పుడే తెల్లారిపోయిందా ?'' అన్నాను బద్ధకంగా.

''ఇంకా తెల్లవారలేదు ... ఈ వేళ వాళ్ళు వస్తున్నారుకదా ... స్టేషనుకెళ్ళరూ !'' అంది శ్రీమతి.

''చచ్చాన్రా దేవుడా ... వాళ్ళు సిటీకి రావటం నా ప్రాణంమీదకొచ్చి పడింది. స్టేషను కెళ్ళి తీసుకురావటానికి వాళ్ళేమీ చదువుకోని వాళ్ళుకాదుగా ? మన యిల్లు వారికి తెలియక పోయినా, అడ్రస్సు తెలుసు ... నోట్లో నాలుక వుంది. ఆటోలో కూర్చుంటే యింటి ముందర దిగచ్చు. నిద్ర పోగొట్టుకొని నేను వెళ్ళటం దేనికి !'' అన్నాను.

''లేవండీ ... ఆఫీసుకెళ్ళి నిద్రపోదురుగాని, ముందు లేవండి'' అంది ఆమె.

ఆఫీసుల్లో ఉద్యోగులు పని చేయరని, నిద్రపోతారని, కాంటీనుల్లో—చెట్లకింద కబుర్లు చెప్పకుంటారని శ్రీమతితోపాటు పిల్లలుకూడా అంటూవుంటారు.

''నాన్నా, ఆఫీసులో నిద్రపోవటంలేదా, తొమ్మిది కాకుండానే మంచం ఎక్కేస్తున్నావ్!'' అంటారు మా పిల్లలు.

వారికెవరు చెప్పారో...ఎప్పుడు చూసారో... లేకపోతే ఎందుకంటారు ?

గబగబా ముఖం కడుక్కుని, పాంటు —

టెలిగ్రాం వచ్చింది

షర్టు వేసుకునేసరికి శ్రీమతి కాఫీ తీసుకొచ్చింది.

''ఎందుకంత దిగులు ?'' కాఫీగ్లాసు యిస్తూ అంది శ్రీమతి.

''ఎందుకేమిటి, జనభా వెళ్ళేవరకూ మనకు సెపరేషనేకదా అని'' అన్నాను. కొన్ని కొన్ని పడిగట్టు పదాలు దంపతులకే అర్థం అవుతాయి. కాని నేటి సినిమాలు పుణ్యమా అని బొడ్డూడని పిల్లలు కూడా ఆ మాటల అర్థాలు తెలుసుకుంటున్నారు.

''బాగుంది వరస.. వయసు పెరుగుతున్నా, ఇద్దరు పిల్లలు పుట్టినా — మీకు మాత్రం ఆ ధ్యాస తగ్గటంలేదు. త్వరగా బయలుదేరండి... గోదావరి ఎక్స్‌ప్రెస్ వచ్చేస్తుంది'' అంది శ్రీమతి పర్సు యిస్తూ.

''నీకా భయంలేదు. మన రైలుబళ్ళు ప్రయాణీకులమీద బోలెడంత జాలి, సానుభూతి కనబరుస్తాయి. తీరిగ్గా వస్తాయి. అన్న టైముకు గంట ఆటుగానే వస్తాయి'' పర్సు జేబులో పెట్టుకుని బయలుదేరాను.

సెంటర్లో స్టేషనుకెళ్ళే సిటీబస్సు సిద్ధంగా వుంది.

నేనో పచ్చి నిజం చెప్తే నమ్మరేమో ! నగరానికొచ్చి పుష్కరకాలం అయినా, నగరంలో ఏమీ చూడలేదు. ఇంటికి అయిదు కిలోమీటర్ల దూరంలోవున్న గోల్కొండ కూడా చూడ లేదంటే నమ్మండి. ఇది తెలిసిన వాళ్ళు నన్ను ''లోభి'' అంటారు. కాని నేను లోభిని అవునో కాదో చెప్పవలసింది ఎవరు? ఏటా అయిదారు వందలు అతిథిదేవుళ్ళకోసం అప్పు ఎందుకు చేస్తాను ?

నేనూ మనిషినే. నాకూ కోరికలు,సరదాలు వున్నాయి. లేనిదల్లా జేబులో డబ్బు. చూడాలన్న ఆసక్తి...

స్టేషను చేరేసరికి గోదావరి అరగంట లేటని తెలిసింది.

ప్లాట్‌ఫారం టిక్కెట్టు కొని లోపల కెళ్ళాను.

సినిమా బొమ్మలు, షోకేసులు చూస్తుంటే అనౌన్సుమెంటు వినబడింది.

మరో పది నిముషాలకు గోదావరి వచ్చింది.

నేను సత్యమూర్తి కోసం బోగీల వైపు చూస్తున్నాను.

''బాబాయ్.'' ఎవరో పిలిచారు. వెనక్కు తిరిగాను.

సత్యమూర్తి పిల్లలు.. పక్కనే అతను... భార్య...

''బాగున్నారా మూర్తిగారూ... వాళ్ళని కూడా తీసుకురావలసింది ?'' పలకరించాను.

తెలుగులో భారతీయ శిక్షా చట్టము



శిక్షకు గురి అయ్యే నేరములు ఏవి? 511 నేరములును, వాటికి విధించబడు శిక్షలును చట్ట వివరణములతో తేటతెనుగునందు విపులముగా వివరించబడిన పుస్తకము ఇది.

సామాన్యులకు, రక్షణాధికారులకు, న్యాయ శాస్త్రమును అభ్యసించు విద్యార్థులకు న్యాయవాదులకు, మిక్కిలి ఉపయోగపడు పుస్తకము ఇది.

భారతీయ శిక్షాస్మృతిని కూలంకషంగా తెలుసుకోగోరువారికి ఇదొక గొప్ప సదవకాశము.

BALAJI PUBLICATIONS
103, PYCROFTS ROAD MADRAS-600 014

"అబ్బబ్బ... ఏ ప్రయాణమయ్యా యిది! అసలు మీరంతా ఎలా ప్రయాణాలు చేయగలుగుతున్నారయ్యా ఈ గాంధిగారి క్లాసులో ?" అన్నాడు విసుగ్గా, హేళనగా.

"అదేమిటి, మీకు ఫస్ట్‌క్లాసు పాసుకదా?" అన్నాను.

"అందుకే బాధ..." అన్నాడు పెద్దగా తెలుగు హీరోలా ఫోజుపెట్టి.

అతనికున్న అహంభావం, అతిశయం, మరెవ్వరికీ వుండవేమో ! తను మొదటి నుంచి ఫస్టుక్లాసులోనే ట్రావెల్ చేసినట్టు ఫోజు ! ఏదో రైల్వేలు దయతలచి పాసులు సౌకర్యం కల్పించింది... జీతాన్ని బట్టి సెకండు క్లాసు... ఫస్టుక్లాసు... అసలెందుకు వీరికి పాసులు యివ్వాలి ? వీరిలో నిజాయితీగా ఆ సౌకర్యాన్ని వుపయోగించేది ఎంతమందో నాకు బాగా తెలుసు... అయిదేళ్ళ అనుభవంలో ఎంతోమందిని చూసాను. టిక్కెట్టు కొంటే తెలిసివస్తుంది.

గేటు దగ్గర టికెట్ కలెక్టరు టికెట్ అడిగాడు.

"స్టాఫ్" అన్నాడు.

స్టాఫ్ అయితే వూరికే వెళ్ళిపోవచ్చా.. లేక అడగకూడదనా ? అదేదో చూపించవచ్చుగా ! అతనెప్పుడూ విజయవాడలో వుండగా టిక్కెట్టు కొని ప్రయాణం చేయలేదు, అర్జంటుగా ప్రయాణం వచ్చినప్పుడు కూడా. ఆ విషయాన్నే తనే సగౌరవంగా, సగర్వంగా చెప్పుకుంటాడు. స్నేహితులు, బంధువులు అతని హోదామీదుగానే ప్రయాణిస్తారు. అది తను వారికి చేసే ఉపకారంగా భావిస్తాడు సత్యమూర్తి.

రైలు, బస్సులకు నష్టం వస్తోందంటే ఎందుకు రాదు ? సత్యమూర్తిలాంటి వారు దేశంలో వుండగా ఆశ్చర్యపోవటం దేనికి !

సత్యమూర్తి రెండు సూట్‌కేసులు, బెడ్డింగు తెచ్చాడు. సిటీబస్సులో వెళ్ళటం అసంభవం అనిపించింది.

"ఆటోమీద వెడదాం మూర్తిగారూ !" అన్నాను మర్యాదకోసం.

"రెండు ఆటోలుండాలి ... ఈ తలలు, సామాను ఒక ఆటోలో సరిపోరు ..." అన్నాడతను. రెండు ఆటోలమీద మేము సర్దుకున్నాం. ఆటోలు బయలుదేరాయి.

అరగంట తర్వాత యింటిముందర ఆగాయి ఆటోలు.

ఆటో ఫేరు చూసాను. ఒకటి పదిహేడు చూపించింది. రెండోది ఇరవై ఒకటి. అదండీ సంగతి ! ఒకేచోట బయలుదేరిన రెండు ఆటోలు ఒకేచోట ఆగినప్పుడు వాటి మీటర్లు సూచించే ఫేరుల్లో వ్యత్యాసం ? ఆటో డ్రైవర్లతో పోట్లాడటం అనవసరం ... కంప్లయింటు ఇస్తే మన టైము వేస్టు ... తిరగలేక చావాలి ... అందుకే నోరు మూసుకుని డబ్బు వారి చేతుల్లో పెట్టి ఓ దణ్ణం పెట్టటం ఉత్తమం.

ఆటో దిగి సత్యమూర్తి దర్జాగా లోపలకు వెళ్ళిపోయాడు పెళ్ళాన్ని తీసుకుని. సామానులు ఎవరు తెస్తాడనుకున్నాడు ?

"మీటరు ఫేరు ఎంతయింది ?" కర్టెసీ కోసం కూడా అడగలేదు అతను. నాకు తప్పలేదు. పిల్లలు సాయం పట్టారు.

"మీ ఆయన స్టేషనుకు రాకపోతే మేము అవస్థపడి పోయేవాళ్ళం" సత్యమూర్తి మరదలు దగ్గర జోక్ పేలుస్తున్నాడు.

కాదామరి ...సామానులు ఎవరుమోస్తారు? ఆటో ఫేరు ఎవరు ఇస్తారు ? మునగచెట్టు ఎక్కించి మాట్లాడటం కొందరికి చాలా తేలికైన పని !

పావుగంట తరువాత —

"మూర్తిగారూ ... అడగటం మరిచే పోయాను. మీ అమ్మగారు ఎలావున్నారు ?" అడిగాను.

"అలాగే వుంది. పెద్దవయసుకదా !" అన్నాడతను.

సత్యమూర్తి తల్లికి ఎనభై అయిదేళ్ళ వయసుంటుంది. ఈ వయసులో ఆవిడను పిల్లలకు వదిలిపెట్టి తను దేశ సంచారానికి బయలుదేరాడు. ఆ మాత్రం ఆలోచన, వివేకం ఎందుకు లేదో మరి ! అత్త కోడలుకు పడదు. మా వదినగారు శ్రీమతికి ఉత్తరంలో రాస్తూ వుంటుంది — ఆవిడ నిక్షేపంలా వుందని . . స్వేచ్ఛ ఎప్పుడో అని... ఈ కోడలును ఏ విషయంలోను బాధించదావిడన్న విషయం నాకు పుష్కరంనుంచీ తెలుసు. రేపు తన కోడళ్ళు తనవిలా చూడరూ ?

వాళ్ళు విశ్రాంతి తీసుకున్నారు ఆ రోజుకు. నేను ఆఫీసుకు వెళ్ళిపోయాను.

* * *

ఆఫీసుకు నాలుగు రోజులు సెలవు పెట్టాను. అయిదువందలు అప్పు తెచ్చాను. నగర సందర్శన ఆరంభమయింది. నోట్లు మారుతున్నాయి.

సత్యమూర్తి చేయి పర్సులోకి వెళ్ళలేదు. పార్టీల దగ్గర మామూళ్ళుకు, లంచాలకు అలవాటు పడిన వాళ్ళందరికీ యిది అలవాటే !

"శ్రీవారికి ప్రేమలేఖ సినిమా బాగుందంటగదా మరిదిగారూ... అనాకపల్లిలో మా యింటికి దూరంగా వున్న థియేటర్లో ఆడుతోంది. చూద్దాం మనం" అంది సత్యమూర్తి భార్య. నా నెత్తిన పిడుగు పడింది.

"మూర్తిగారేమంటారు ?" అతని వైపు చూస్తూ అన్నాను.

"నాదేముంది తమ్ముడూ... మీ వదిన ఆర్డరయింది గదా... తప్పుతుందా ?" అన్నాడు.

సాయంత్రం అంతా సినిమాకు బయలుదేరాం. శ్రీమతి ఎంతో సంతోషించింది. దాదాపు అరవై రూపాయలు ఖర్చు అయిపోయినందుకు బాధ మరోవైపు.

నగరంలో చూడవలసినవన్నీ చూపించటం

అయిపోయింది. నాలుగు రోజులు దొర్లి పోయాయి. వారింక స్నేహితులు, బంధువుల యిళ్ళకు వెళ్ళాలనుకుంటున్నారు...

"మరి నేనిక ఆఫీసుకు వెడతాను .. వారి యిళ్ళకు నేనెందుకు . మీకు అడ్రస్సు తెలుసు కదా" అన్నాను నేను.

"సరే అయితే" అన్నాడు సత్యమూర్తి.

ఎనిమిదో రోజు సాయంత్రం—

నేను ఆఫీసు నుండి యింటికెళ్ళేసరికి సత్యమూర్తి దిగులుగా కనబడ్డాడు. పక్కనే అతని భార్య... వారికెదురుగా శ్రీమతి...

సత్యమూర్తి నా చేతికి టెలిగ్రాం చూపించాడు. అది నా కేరాఫ్ అడ్రస్‌కు అతని కొచ్చింది— "మదర్ సీరియస్... స్టార్ట్ యిమీడియట్లీ." అని వుంది.

"సారీ మూర్తిగారూ ... ఏమిటిది ?" అన్నాను.

"చెప్పానుగా, పెద్ద వయసు" అన్నాడు సత్యమూర్తి.

"వెళ్లాలా మరి ?" అడిగాను,

"తప్పదుకదా... కాని ఎలా వెళ్ళాలి ? ఫస్ట్‌క్లాసులో రిజర్వేషను దొరుకుతుందా... అందులో సెలవులు .. సెకండు క్లాసు కాదు. తేలిగ్గా రిజర్వేషను దొరికేందుకు. నెలముందుగా చేయించాలి" అన్నాడతను గర్వంగా.

"ఈ సారికి జనరల్ కంపార్టుమెంటులో వెళ్ళండి, ఏం చేస్తారు మరి... లేదంటారా, ప్రయాణం మానేయండి... పెద్దవయసన్నారుగా అజీర్ణమో మరేదో అయివుంటుంది. గాబరాపడి టెలిగ్రాం యిచ్చేసారు వాళ్ళు..." అన్నాను.

"భలే జోక్ వేసావ్ తమ్ముడూ... రేపు ఆవిడికేదైనా అయిందంటే అంతా నన్నే అంటారు...కాబట్టి వెళ్ళక తప్పదు. నీ సలహానే పాటించాలి" అన్నాడు.

"బాగుంది... జనరల్ బోగీ ప్రయాణంలో మనుషులు మనుషులుగా చేరరు శవాకారంలో వెడతారు" అంది మా వదినగారు.

"బాగుందండోయ్... అందరికీ మీలాగా ఫస్ట్‌క్లాస్‌లోనే ప్రయాణం చేసే అదృష్టం పడుతుందా ? మీరన్నట్లు అందరూ శవాలుగానే చేరుతున్నారా ?" అన్నాను కోపంగా నేను...

మరి కొంతసేపు ఆ ఆది దంపతులు సెకండుక్లాసు ప్రయాణం మీద విమర్శించారు.

"నాంపల్లి స్టేషనులో గోదావరి ప్లాట్ ఫారం మీదకు రాగానే ఎక్కేస్తే సరి... లేడీస్ కంపార్టుమెంటు ఖాళీగానే వుంటుంది. మీరు ఎక్కడో అక్కడ సర్దుకోవచ్చు. ఎటూ స్టాఫు కాబట్టి టి. టి. ఇ.తో చెప్పి తరువాత స్టేషనులో బెర్తో సీటో పొందవచ్చు." సలహా యిచ్చాను.

సత్యమూర్తికి నా సలహా నచ్చినట్లుంది.

"అయితే మా ప్రయాణం రేపే !" అన్నాడతను.

"మీ యిష్టం..." అన్నాను.

రాత్రి పడుక్కునేముందు చెప్పింది నాతో- రేపు వారెళ్ళిపోతున్నారుగా, అక్కకు చీర జాకెట్టు... అతనికి పాంటు షర్టు పెడదాం... పిల్లలు ముగ్గురికీ పదేసి రూపాయలిద్దాం— అని.

"నీ మొహం, పిల్లలకు పదేసేమిటి? వారికీ పరికిణీ జాకెట్టు పెట్టేద్దాం... ఈ మాత్రం దానికి ఆలోచిస్తావా !" అన్నాను.

శ్రీమతి నా తెలివితేటలకు, తెగింపుకు పొంగిపోయింది.

మర్నాడే స్నేహితుడి బట్టల దుకాణంలో అరువు రాసి గుడ్డలు తెచ్చాను.

బహుమతి ప్రదానం జరిగిపోయింది.

వదినగారు మా పిల్లలకు అయిదురూపాయలిచ్చారు. శ్రీమతికి కిలో ద్రాక్షపళ్ళు కొని యిచ్చింది. ఆమె ముఖంలో విచారం తొంగి చూసింది.

సత్యమూర్తి నాకు "థాంక్స్" చెప్పాడు.

సాయంత్రం వారిని ఆటోల మీద నాంపల్లి స్టేషనుకు చేర్చాం, నేను శ్రీమతి.

గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎందుకో ఖాళీగానే వుంది. సత్యమూర్తికి, భార్యకు కూర్చునేందుకు, పిల్లలకు పడుకునేందుకు చోటు దొరికింది.

"చూసారా వదినగారూ, మా గాంధీగారి క్లాసు మీకోసం ఖాళీగానే వుంది. మీరు బట్టలు నలక్కుండా, యిళ్ళకు చేరవచ్చు." నవ్వుతూనే చురక తగిలించాను.

"అప్పుడే ఏమయింది, సికింద్రాబాద్ స్టేషనులో చూడాలి మీ గాంధీగారి క్లాసుని..." అన్నాడు సత్యమూర్తి.

"మిమ్మల్నెవరూ లేపరు కదా!" అన్నాను.

"ఇంటికెళ్ళగానే మీ అమ్మగారి ఆరోగ్యం తెలుపుతూ వుత్తరం రాయండి. ఈ టెలిగ్రాం రాకపోతే మరికొన్ని రోజులు వుండేవాళ్ళు ..." అంది శ్రీమతి.

నేనూ ఆమాటే మరోసారి రిపీట్ చేసాను.

"అలాగే" అన్నారు ఆదిదంపతులు. రైలు వెళ్ళిపోయింది.

* * *

నేను శ్రీమతి స్టేషను బయటకొచ్చాం. సిటీబస్సు కోసం బస్టాపులో నిలబడ్డాం. పావుగంటయినా ఒక్క బస్సు రాలేదు. శ్రీమతి ఆర్టీసీ పాలకులమీద విసుక్కుంటోంది.

"అయిన ఖర్చు ఎటూ అయింది. ఇక మిగిలింది ఈ యిరవై రూపాయల నోటు... దీన్ని ఆటోకు ఖర్చు పెడదాం. ఆటోమీద వెడదాంలే." శ్రీమతి ముఖంలోకి చూస్తూ అన్నాను.

శ్రీమతికో సుగుణం వుంది. తను చెప్పకుండా ఏ పనైనా నేను చేస్తే ఆమె ఎంతో సంతోషిస్తుంది. కనిపించని దేవుడు వరాలిచ్చినట్లుగా వుంటుంది నాకు. ఆటో పిలిచి కూర్చున్నాం. ఆటో కదిలింది. తారురోడ్డు మీద దూసుకుపోతోంది.

హఠాత్తుగా నాకు నవ్వొచ్చింది. నిజానికి ఈ నవ్వు నాకు చాలాసేపట్నుంచీ ఆగటంలేదు.

"ఎందుకు నవ్వుతున్నారు ?" అంది శ్రీమతి.

"మీ అక్క బావ హఠాత్తుగా వెళ్ళిపోయినందుకు..."

"వెళ్ళక వుంటారా... టెలిగ్రాం కూడా వచ్చాక వెళ్ళకపోతే ఏం బాగుంటుంది ?" అంది శ్రీమతి.

"అదే నేనూ అంటున్నాను. ఈ టెలిగ్రాం ఎవరు యిచ్చివుంటారనుకున్నావ్" అన్నాను శ్రీమతి వైపు చూస్తూ.

ఆమె ముఖకవళికలను బట్టి తెలియదన్నట్లుగా గ్రహించాను.

"మీ అక్క, బావ సరిగా ప్రవర్తించివుంటే ఈ టెలిగ్రాం వచ్చేదికాదేమో ?"

"ఏం చేసారు ?" అడిగింది శ్రీమతి.

"సంసారాలు బాగుపడాలన్నా, నాశనం కావలన్నా కారణం ఇంటి యిల్లాలు. మీ అక్కకు, ఆడపడుచులు వేసవి సెలవులకు వస్తున్నట్లుగా రాసారుట ... అన్నగారిమీద ఆ మాత్రం ఆశ వుండదా ? పైగా ముసలావిడకు యిరవై రోజుల క్రితం సీరియస్ అయిందట ... ఉభయ తారకంగా వుంటుందని ముచ్చటపడివుంటారు వాళ్ళు పాపం. కాని మీ అక్కకు వారు రావటం యిష్టంలేదుట ... అందుకే మీ బావను పోరుపెట్టి యిలా నగర సందర్శనకు లాక్కొచ్చింది. మీ బావైనా ఆలోచించక్కర్లేదూ, వయసుతోపాటు బుద్ధి, జ్ఞానం పెరగాలి. వచ్చేది పైవాళ్ళు కాదుగా ?" అన్నాను.

"ఇది మీకెలా తెలుసు ?" ఆత్రంగా అడిగింది శ్రీమతి.

"మీ బావకు తెలిసిన నా ఫ్రెండు అనకాపల్లినుంచి మా ఆఫీసుకు మూడురోజుల క్రితం వచ్చాడు. అతనే యిదంతా చెప్పాడు. మీ వాళ్ళ ప్రవర్తన నాకు నచ్చలేదు. అందుకే ఆ స్నేహితుడితో వెళ్ళగానే ఈ విధంగా టెలిగ్రాం యిమ్మని పదిరూపాయలిచ్చాను. ఈ టెలిగ్రాం అతనిచ్చిందే !" చెప్పాను.

శ్రీమతి ముఖంలో, అక్క — బావ చేసిన పనికి అసహ్యం, కోపం గమనించాను. ఇప్పుడు నాతోపాటు శ్రీమతికూడా నవ్వుతోంది. ★

వైవిధ్యంగల వ్యాసాలకు

భారతి మాసపత్రిక

చదవండి!